ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 08 జులై, 2026 | పేజీలు :08


## మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనింగ్ కలెక్టర్



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాన్ని ట్రైనింగ్ కలెక్టర్ పి.హరిప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ట్రైనింగ్ కలెక్టర్‌ను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తప్పనిసరిగా ఒక మొక్కను నాటడంతోపాటు దాని సంరక్షణ తీసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటటం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గుట్టల మల్లిఖార్జున స్వామి, మేనేజర్ జి.రాజిరెడ్డి, వైస్ చైర్మన్ ముంతాజ్ జావేద్ అలీ, కౌన్సిలర్లు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద మందుల పంపిణీ

### మేధో వికలాంగుల పిల్లలకు డాక్టర్ దాదీస్ ఆయుర్వేదిక్ నేచర్ క్యూర్ ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ కృషి

### ట్రస్ట్ వ్యవస్థాపకుడు వైద్యశ్రీ వెంకట్రావు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న మేధో వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం డాక్టర్ దాదీస్ ఆయుర్వేదిక్ నేచర్ క్యూర్ ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ వైద్య పరంగా తప్పకుండా కృషి చేస్తుందని ట్రస్ట్ వ్యవస్థాపకులు వైద్యశ్రీ వెంకట్రావు తెలిపారు. తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలంలోని మేధో వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో మంగళ వారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లికి చెందిన డాక్టర్ దాదీస్ ఆయుర్వేద, నేచర్ క్యూర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆయుర్వేద మందులు పంపిణీ చేసినారని ట్రస్ట్ చైర్మెన్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తెలిపారు. శిబిరంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, చుట్టు ప్రక్కల గ్రామాల వారు దాదాపుగా 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థ వ్యవస్థాపకులు వైద్యశ్రీ వెంకట్రావు మాట్లాడుతూ కొన్ని వేల వందల సంవత్సరాలుగా ఆయుర్వేద ప్రకృతి సిద్ధమైన మూలికలతో సుగంధ ద్రవ్యాలతో అందించే ప్రకృతి సిద్ధమైన వైద్యం తీసుకోవడంలో ఎన్నో అనారోగ్య సమస్యలు దూరమవుతాయని, మానవ జీవన శైలిలో మనకు మనమే ఆరోగ్య సూత్రాలు పాటించడం వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడవని, జన్యుపరమైన,ఆహార అలవాట్ల వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యల వల్ల ఎంతోమంది బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మేదో వికలాంగుల విద్యార్థులను చూస్తుంటే హృదయం చలించిపోతుందని, ఆ పిల్లల మానసిక స్థితిని అర్థం చేసుకొని వారికి విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా వారి మేధస్సుతో వృత్తి విద్యను అభివృద్ధి చేసుకోవడం వారే స్వయంగా పేపర్ ప్లేట్స్, చాక్ పీసులు,క్యాండిల్స్, ఫినాయిల్ ఇతర వస్తువులు తయారు చేస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుందని,వారిని ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ చైర్మెన్ చాడ వెంకటరెడ్డి మరియు సభ్యులకు మా ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని, పిల్లల్లో మానసిక ఎదుగుదలకు,ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య సహాయం చేయడానికి డాక్టర్ దాదీస్ ఆయుర్వేదిక్ నేచర్ క్యూర్ ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత మందులు అందిస్తామని,వారికి ఉన్న మంద బుద్ధి పోవడానికి, మేధో శక్తి పెంచడానికి మా ట్రస్ట్ వారికి తగిన మందులు ఇస్తామని వెంకట్రావ్ తెలిపారు. ట్రస్ట్ చైర్మెన్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించి పిల్లల కోసం,వారి ఆరోగ్యం కోసం వైద్యశ్రీ వెంకట్రావు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు,ఇతరులకు ఎలాంటి ఫీజు లేకుండా వైద్య సేవలు అందించడం ఉచిత ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం సంతోషించ దగ్గ విషయమని వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలని,భవిష్యత్ లో కూడా ఇలాగే పిల్లలకు వైద్య సేవలు అందించాలని వెంకటరెడ్డి కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డి.డబ్ల్యూ.వో ఇనయతుల్లా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, సంపత్, పాఠశాల అడ్మినిస్ట్రేటర్ బాల్ రాజ్, నాంపల్లి సతీష్, ఉపాధ్యాయులు, ఆయాలు సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ దుర్మరణం



**ప్రజాపక్షం/ధర్మపురి:** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో డ్రైవర్ దుర్మరణం చెందాడు.ధర్మపురి ఎస్సై గురుక మహేష్ కథనం ప్రకారం మండలంలోని నేరెల్ల గ్రామానికి చెందిన గౌరి గంగయ్య (42) ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా రోజువారీ పనుల్లో భాగంగా మంగళవారం యజమానికి చెందిన ట్రాక్టరుతో నేరెల్ల కెనాల్ సమీపంలోని పొలాలకు వెళ్ళాడు.పనులు ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో కెనాల్ వద్దనున్న మూలమలుపులో ట్రాక్టర్ అదుపుతప్పి కెనాల్ లో పడిపోయింది. క్షణాల్లో జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజన్ డ్రైవర్ గంగయ్యపై పడగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## పోలీస్ కమిషనరేట్‌లో
# జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 3వ జోనల్ లెవల్ పోలీస్ డ్యూటీ మీట్–2026 జూలై 7, 8 తేదీల్లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లో జోన్–3 పరిధిలోని కరీంనగర్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన మొత్తం 91 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారన్నారు. యూనిట్ వారీగా కరీంనగర్ నుంచి 24 మంది, సిద్దిపేట నుంచి 19 మంది, రాజన్న సిరిసిల్ల నుంచి 21 మంది, కామారెడ్డి నుంచి 13 మంది, మెదక్ నుంచి 14 మంది హాజరవుతున్నారని తెలిపారు. ఈ డ్యూటీ మీట్ పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సమర్థవంతమైన సేవల అందింపులో మరింత నైపుణ్యం సాధించేందుకు వేదికగా నిలవనుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శాస్త్రీయ దర్యాప్తు, యాంటీ సబోటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్ పోటీలు, కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అంశాల్లో పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మల్టీ జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారని సీపీ తెలిపారు. పోటీల్లో విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాల ప్రకారం బంగారు పతక విజేతలకు రూ.3 లక్షలు, మూడు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, వెండి పతక విజేతలకు రూ.2 లక్షలు, రెండు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, కాంస్య పతక విజేతలకు రూ.1 లక్ష, ఒక అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్ అందజేయబడతాయి. అలాగే జట్టు విజేతలకు నగదు ప్రోత్సాహకాలు కూడా అందజేయనున్నారని అన్నారు. డ్యూటీ మీట్‌ను కేవలం పోటీగా కాకుండా వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశంగా భావించి, క్రమశిక్షణ, అంకితభావం, సేవా తత్వంతో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్ జి, వేణుగోపాల్, వెంకటస్వామి, జిల్లాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






# పంటల సాగు సీజన్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం / జమ్మికుంట :** ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో వ్యవసాయ సాగు సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రైతులకు సూచించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి పొందిన ఎరువుల దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని తప్పనిసరిగా కొనుగోలు చేసిన రశీదును భద్రపరుచుకువాలని అన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనుమానం వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎరువుల దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎరువులను నిర్ణీత ధరలకే విక్రయించాలని, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దుకాణాల్లో ధరల జాబితా తప్పనిసరిగా ప్రదర్శించాలని తగిన నిల్వలను ఉంచి రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు.

## భారీ వాహనాలను అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు,రైతులు

**ప్రజాపక్షం/ముత్తారం :** నేషనల్ హైవే సంబంధించిన భారీ వాహనాలు అధిక లోడ్‌తో వెళ్తూ గ్రామీణ రహదారిని పూర్తిగా ధ్వంసం చేస్తున్న నేషనల్ హైవే నిర్మాణ వాహనాలను పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ మాజీ ఎంపిటిసి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడ పోతిపెద్ద కిషన్ రెడ్డి ,రైతులు మంగళవారం అడ్డుకున్నారు.రోడ్డుపైనే వాహనాలను నిలిపివేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.నేషనల్ హైవే పనులకు సంబంధించిన భారీ వాహనాలు నిరంతరం ప్రయాణించడంతో, స్థానిక రైతులు, ప్రజలు పంట పొలాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది.ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఈ గుంతల్లో నీరు చేరి ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రయాణికులు, రైతులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, రైతు ఇరిగేషి రవీందర్ రావులతో పాటు పలువురు రైతులు ఈ నిరసనలో పాల్గొన్నారు. ధ్వంసమైన రహదారికి నేషనల్ హైవే కాంట్రాక్టర్ వెంటనే స్పందించి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.

## పశువులకు ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/మానకొండూర్ :** మండలం లోని ఉటూర్ గ్రామంలో మంగళవారం పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్యాధికారి డా. అరవింద్ రెడ్డి పశువులకు ముద్దచర్మ (లంపీ స్కిన్) వ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలో మొత్తం 201 పశువులకు ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డా. అరవింద్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, పశువులకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి కిషోర్, పాలకేంద్ర అధ్యక్షులు చిప్పవత్తుల రాజేశం, దొమ్మటి సతీష్, కారోబార్ మెరువు రమేష్, రఫుల్లా, అరుణ్ సాగర్, పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు అంబాల రాజు

**ప్రజాపక్షం / జమ్మికుంట :** ఇటీవల జమ్మికుంట నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన గడ్డం సుధాకర్‌ను మంగళవారం జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఆయిల్‌పామ్ నాట్లకు ముందే డ్రిప్ ఏర్పాటు పూర్తి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఆయిల్‌పామ్ తోటల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని, తోటల నాటడానికి ముందే ప్రభుత్వం మంజూరు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్ డ్రిప్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు.మంగళవారం పెద్దపల్లి మండలంలో డ్రిప్ ఏర్పాటు చేసిన పలు పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాంప్రసాద్,, మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన డ్రిప్ సామగ్రిని రైతులకు సకాలంలో అందజేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సరఫరాలో గానీ, ఏర్పాటు పనుల్లో గానీ ఎటువంటి నిర్లక్ష్యం వహించినా,జాప్యం జరిగినా సంబంధిత కంపెనీలను బ్లాక్‌లిస్ట్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రిప్ కంపెనీల నిర్లక్ష్యం వల్ల ఒక్క ఆయిల్‌పామ్ మొక్క కూడా ఎండిపోకూడదని, ప్రతి మొక్కకు సక్రమంగా నీరందేలా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేస్తూ, పైపులైన్ల ఏర్పాటు కోసం ట్రెంచ్‌లు తవ్వడం వంటి పనుల్లో కంపెనీలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం ఎస్సీ/ఎస్టీ రైతులకు 90%, ఇతర రైతులకు 80% మరియు 5 ఎకరాలు దాటిన వారికి 70% రాయితీపై డ్రిప్ పరికరాలను అందిస్తుందని గుర్తు చేశారు. నీటిని పొదుపు చేస్తూ, శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని జిల్లాలోని ఇతర రైతులకు సూచించారు.

## పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు కీలకం



**ప్రజాపక్షం /పెగడపల్లి :** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో కూడిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి) రూపకల్పన ఎంతో కీలకమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ.ప్రేమ్ సాగర్ పేర్కొన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 16వ ఆర్థిక సంఘం నియమ నిబంధనల ప్రకారం.. సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు జీపీడీపీ తయారీపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో స్థానిక అవసరాలను గుర్తించి,వాటికి అనుగుణంగా పక్కా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కేటాయించే నిధులను సద్వినియోగం చేసుకుంటూ,గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సాధించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల ప్రగతి సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పి. శశి కుమార్ రెడ్డి, మండల స్థాయి అధికారులు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వేయబోయి విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి



**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యుత్ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,ప్రమాదకరమైన రీతిలో తనకు తానే ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వేయడానికి ప్రయత్నించిన ఒక కౌలు రైతు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన ముత్తారం మండల పరిధిలో చోటుచేసుకుంది.విద్యుత్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ముత్తారం గ్రామానికి చెందిన కౌలు రైతు మారం వెంకటరెడ్డి పారుపల్లి గ్రామంలోని వ్యవసాయ బావి వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ పోవడాన్ని గమనించాడు. ఈ విషయమై స్థానిక విద్యుత్ సిబ్బందికి ఎటువంటి సమాచారం అందించకుండా, ఆయనే స్వయంగా ఫ్యూజ్ వేసేందుకు సిద్ధమయ్యాడు. ప్రమాదాన్ని నివారించేందుకు ముందుగా ఏబీ స్విచ్ ఓపెన్ చేసినప్పటికీ, అది సరిగా ఓపెన్ కాలేదు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సరఫరా కొనసాగుతూనే ఉంది.ఈ విషయాన్ని గమనించని వెంకటరెడ్డి నేరుగా ట్రాన్స్‌ఫార్మర్ పైకి ఎక్కాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న 11 కేవీ బుష్ రాడ్ తగలడంతో భారీగా విద్యుత్ షాక్‌కు గురై ట్రాన్స్‌ఫార్మర్‌పైనే అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ ఏడీఈ వంగల వెంకట్ నారాయణ,ముత్తారం ఆపరేషన్ సబ్ ఇంజనీర్, సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించారు.ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రమాదకర నేపథ్యంలో విద్యుత్ అధికారులు రైతులకు కీలక విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఏ రైతుకూ ఇలాంటి ఘోర పరిణామం ఎదురుకాకూడదని వారు కోరారు.పొలాల వద్ద ఎక్కడైనా, ఎప్పుడైనా ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ పోతే రైతులు అనాలోచితంగా స్వయంగా దూరం వెళ్లకూడదని,ఖచ్చితంగా స్థానిక విద్యుత్ సిబ్బందికి మాత్రమే సమాచారం అందించాలని స్పష్టం చేశారు. రైతాంగం అంతా అవగాహనతో వ్యవహరించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు.

## తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు అంబాల రాజు

**ప్రజాపక్షం/జమ్మికుంట :** ఇటీవల జమ్మికుంట నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన గడ్డం సుధాకర్‌ను మంగళవారం జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## కేశవపట్నం బస్సు స్టాండ్‌లో నాగుపాము ప్రత్యక్షం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం బస్సు స్టాండ్ లో మంగళవారం ఒక నాగు పాము ప్రత్యక్షమై హల్చల్ చేసింది.ప్రయాణికులు బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు ఒక్కసారిగా జనాల మధ్య ప్రత్యక్షం కావడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురియ్యారు.ప్రాణాలు అరచేతులో పెటుకొని బస్టాండ్ నుంచి బయటకు పరుగులు పెట్టారు.కొంతసేపు బస్టాండ్ ఆవరణంలో తిరిగి పాము కాసేపటికి బయటకు వెళ్ళిడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు.

## జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అడ్వయిజరి కమిటీ సమావేశం

**ప్రజాపక్ష/కరీంనగర్ టౌన్:** జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి అధ్యక్షతన ఆత్మ మేనేజ్మెంట్ కమిటీ జిల్లా అడ్వైజరీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ పథక సంచాలకులు బి చత్రు నాయక్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ఆత్మ ద్వారా 19.394 లక్షల రూపాయలు నిధులు వచ్చాయని వీటిలో 60 క్షేత్ర ప్రదర్శనలు 24 శిక్షణ కార్యక్రమాలు 8 పొలంబడులు ఒకటి కిసాన్ మేళా నిర్వహించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. కె వి కె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ వరి, పత్తి పంటలో నానో ఎరువుల వాడకం, జీవన ఎరువుల వాడకం, తడి పొడి పద్ధతిలో వరి సాగు, తగిన మోతాదులో ఎరువుల వాడకం, ప్రకృతి వ్యవసాయం, నాటు కోళ్ల పెంపకం పై క్షేత్ర ప్రదర్శనలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ తీగ జాతి కూరగాయల పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పంట మార్పిడిలో భాగంగా కూరగాయల సాగు ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలో సాగు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ ఆత్మ జిల్లా కమిటీ సభ్యులు ఆత్మ చైర్మన్లు ఆత్మ బిటిఎమ్స్ ఏటీఎం అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పంప్ హౌస్‌లను వెంటనే ప్రారంభించాలి

**ప్రజాపక్షం /పెగడపల్లి :** కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పంప్ హౌస్‌లను తక్షణమే పునఃప్రారంభించి, ఎండిపోతున్న పంటలను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షపూరితంగా,ఉద్దేశపూర్వకంగానే కాళేశ్వరం పంప్ హౌస్‌లను నిలిపివేసిందని, దీనివల్ల తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకమైన కాళేశ్వరాన్ని నిర్మించి, లక్షల ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుదేనని కొనియాడారు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోం!ఇప్పటికైనా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకుని పంప్ హౌస్‌లను ప్రారంభించి యథావిధిగా రైతులకు సాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, సీనియర్ నాయకులు గోలి సురేందర్ రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మాదారపు కరుణాకర్ రావు, లింగాపూర్ సర్పంచ్ కాశెట్టి వీరేశం, భోగ లక్ష్మీ నారాయణ, సాయిని రవీందర్, చిన్నం తిరుపతి,నాగుల రాజశేఖర్ గౌడ్, దేవయ్య, శ్రీనివాస్,మహేష్,మల్లారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రామ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



ప్రజాపక్షం /కరీంనగర్ టౌన్ : కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్, అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయ16వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజున అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి , శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల్లో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే విశేష పూజా కార్యక్రమాలు ప్రత్యేక హోమం, అభిషేకాలను. శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు మేయర్ కోలగాని శ్రీనివాస్ హాజరై, . ఆలయంలోని దైవ సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు మేయర్ కోలగాని శ్రీనివాస్ ను సత్కరించారు. ఈ వార్షికోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక శోభతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, సల్ల రాజయ్య, సల్ల మల్లేశం కొత్తూరి శ్రీనివాస్ , సిద్దయ్య లతోపాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పంపు హౌసులు పున:ప్రారంభించాలి

ప్రజాపక్షం/ధర్మపురి : కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలకమైన కన్నెపల్లి పంపు హౌసులను తక్షణమే పునఃప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం మంగళవారం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కన్నెపల్లి ద్వారా లక్షల ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ది కాగా ఇప్పుడు పాలనలోనున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కరోజు కూడా ఆగకుండా నడిచిన పంపుహౌస్ లను మూసివేయడం దుర్మార్గమని,ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక చర్యగా శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. వానాకాలం సీజన్ మొదలై నారుమళ్లు పోసుకునే సమయమని ఈదశలో నీళ్లు ఆపేస్తే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వర్షాభావ పరిస్థితులలో సాగునీటి గోసను దృష్టిలో పెట్టుకుని రైతుల పక్షాన కేటీఆర్ కోరినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన కన్నెపల్లి పంపుహౌస్ ను వెంటనే ప్రారంభించి సాగుకు సహకరించాలని డిమాండ్ చేశారు.కన్నెపల్లి పంపుహౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసేంతవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ,ఏఎంసి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్,రంజిత్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం .43,565 ఆదాయం

ప్రజాపక్షం /మెట్‌పల్లి : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాల సందర్భంగా భక్తుల నుంచి విశేషంగా కానుకలు సమకూరాయి. మంగళవారం (జూలై 7) దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఆదాయాన్ని అధికారులు లెక్కించారు.వివిధ సేవా టికెట్ల ద్వారా రూ.37,100, అమ్మవారి హుండీలను లెక్కించగా రూ.6,465 ఆదాయం లభించింది. దీంతో ఆ రోజు మొత్తం ఆదాయం రూ.43,565గా నమోదైనట్లు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు.ఆదాయ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్యకుంట్ల అనిల్‌రావు, కూకట్ల రాజేందర్, గుంటుక శివకేశవ్, మృత నర్సవ్వ పాల్గొన్నారు. భక్తులు, ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మెట్‌పల్లి పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.ఆషాఢ బోనాల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కే. కాంతారెడ్డి తెలిపారు.

## వాస్తవాలు పక్కన పెట్టి బురద జల్లడం సరికాదు



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్: పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని ఎలిగేడు గ్రామ సర్వే నంబర్ 226లో తన భూమికి సంబంధించి వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని,క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి విచారణ మరియు సర్వే నిర్వహించిన పిమ్మట అధికారులు నిబంధనల ప్రకారం తనకు పట్టాదారు పాస్ పుస్తకాన్ని మంజూరు చేశారని ముంజంపల్లి లింగమూర్తి స్పష్టం చేశారు.మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ,తనపై మరియు రెవెన్యూ అధికారులపై సింగిరెడ్డి రామచంద్ర రెడ్డి కుటుంబం చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ముంజంపల్లి లింగమూర్తి,ముంజంపల్లి సదయ్ మాట్లాడుతూ 2015లో చట్టపరమైన పత్రాలతో కొనుగోలు చేసిన తన భూమిని,ఎటువంటి నోటీసులు లేకుండా ఆక్రమించేందుకు రామచంద్ర రెడ్డి కుటుంబం ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో రైతు బంధు పథకంలో తన పేరు తొలగించినప్పుడు,కలెక్టర్ జోక్యంతో క్షేత్రస్థాయి సర్వే జరిపించి హక్కులను పొందినప్పటికీ,ప్రస్తుతం సింగిరెడ్డి రామచంద్ర రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు లేనిపోని అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.సర్వే నంబర్ 226లో తనకు దక్కిన 18 గుంటల భూమి విషయంలో ఎటువంటి అక్రమాలు జరగలేదని,రెవెన్యూ,సర్వే,ఇరిగేషన్,ఆర్ అండ్ బి శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తన పేరును రికార్డుల్లో నమోదు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో బాతూరి రాజమల్లు, కప్పంపల్లి శ్రీనివాస్, ముంజంపల్లి మల్లేష్, ముంజంపల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని వార్డులను పరిశుభ్రంగా ఉంచాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని పెద్ద పల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా మంగళవారం రోజున 30,34 మరియు 15 వ వార్డులను సందర్శించగా మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య ను కౌన్సిలర్లు శాలువాతో సన్మానించారు. అనంతరం భూతుబంగ్లా, ఫారన్ మజీద్ చందపల్లి ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద శానిటేషన్ పనులను పరిశీలించారు,ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో 30 & 34 వ వార్డుల అభివృద్ధికి గాను 1.50 ఒక్కకోటి యాభై లక్షల రూపాయలు అలాగే 15వ వార్డ్ లో ( 3.33 కోట్ల రూపాయలతో వార్డులను అభివృద్ధి చేయడం జరుగుతుందని 34 వార్డులో చాల రోజుల నుండి నాలుగు గల్లీ లో మంచినీరు రావడం లేదు అని చైర్మన్ దృష్టికి తీసుకురాగా మూడు నాలుగు రోజుల్లో పైప్ లైన్ మరమ్మత్తులు పూర్తిచేసి ఇంటింటికి నల్లనీరు వచ్చే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే 15వ వార్డు చందపల్లి లో ఎస్ఆర్ఎస్‌పి కాలువపైన జరుగుతున్న బిటీ రోడ్ పనులను పరిశీలించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రోగ్రాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ముక్కస బేగం షంషీర్ బేగ్,ఆఫ్రోజ్,పెంజర్ల రాకేష్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వార్డ్ ఆఫీసర్లు వసీమ్, సమీర్,సురేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు,జవాన్ కర్తాకర్,అనిల్,ఎల్లక్రిషన్లు నరేష్,సత్యనారాయణ, ఆనంద్,రాజు మరియు మెప్మా ఆర్పీలు రమ, మహేశ్వరి,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయండి



ప్రజాపక్షం/రామగిరి:సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ఎన్నో సంవత్సరాలుగా రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్ గత బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల సమయంలో ప్రధాన హామీలుగా ప్రస్తావించినప్పటికీ,అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై తగిన చర్యలు తీసుకోలేదని బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ విమర్శించారు.సింగరేణిలో శాశ్వత ఉద్యోగులతో సమానంగా కష్టపడుతున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు ఇప్పటికీ తక్కువ వేతనాలు,పరిమిత సంక్షేమ సౌకర్యాలతోనే పనిచేయడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా సంస్థలలో అమలవుతున్న వేతనాల స్థాయిలో న్యాయమైన వేతనాలు అందించే దిశగా ప్రభుత్వం, యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే, సింగరేణి పరిధిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య భద్రత అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ఎన్నికల సమయంలో కార్మికుల ఓట్ల కోసం హామీలు ఇవ్వడం, తర్వాత వాటిని విస్మరించడం సరికాదని పేర్కొంటూ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా ప్రమాణాలకు అనుగుణంగా న్యాయమైన వేతనాలు అమలు చేయాలి. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి అని పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల.వెంకన్న,పరంకుశ మెరుగు. శ్రీకాంత్,దొంతుల సురేష్ పాల్గొన్నారు.

## 'సర్' సర్వే పరిశీలన

ప్రజాపక్షం/రామగిరి : బీజేపీ చేసే మోసాన్ని రామగిరి మండల ప్రజలు మోసపోవద్దని బి ఎల్ ఓ బి ఎల్ ఏ మీ ఇంటి వద్దకు వచ్చి అన్ని విధాలుగా శూన్యంగా పరిశీలించి ఫామ్ నింపి మీ ఓటును కాపాడుకోవాలని కోరుతున్నాముగారామగిరి మండలంలో కల్వచర్ల, లొంకకేసారం గ్రామంలలో సార్ ఇంటింటి సర్వే కార్యక్రమంఓటరు వివరాల పరిశీలన,దరఖాస్తుల స్వీకరణలో పాల్గొన్న రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ , క్లస్టర్ ఇంచార్జి ఆరెల్లి కొమురయ్య గౌడ్, కల్వచర్ల లొంకకేసారం గ్రామాలను పరిశీలించారు.లొంకకేసారం సర్పంచ్ వీరగోని రమాదేవి శ్రీనివాస్,జీపీవో తిరుపతమ్మ,కల్వ చెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు రెండ్ల కృష్ణమూర్తి, లొంకకేసారం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఇరుగురాల రమేష్ కన్న, కలవచెర్ల యూత్ ప్రెసిడెంట్ యాట సందీప్,రోడ్డ సంపత్, గొట్టే ముక్కుల మల్లేశ్,కుంట చక్రవర్తి, కల్వచర్ల లొంక కేసారం గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ)కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. పజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటరు వివరాలు సరిగా ఉందేలా చూసుకోవాలని సూచించారు.అలాగే కల్వచర్ల పీఎస్ No 35, 36, 37, 38,39, లొంకకేశరం పీఎస్ No 40 ఇట్టి లకు ఎంపీపీ ఆరెల్లి కొమురయ్య గౌడ్ క్లస్టర్ గా తన బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఇంటింటి సర్వే ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు అందించే విధంగా సూచన చేసారు.

## అంజన్నను దర్శించుకున్న తెలుగు సంగీత దర్శకుడు ఆర్పి పట్నాయక్

ప్రజాపక్షం/మల్యాల: ప్రముఖ తెలుగు సంగీత దర్శకుడు, గాయకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ మంగళ వారం కొండగట్టు ఆంజనేయస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ముఖ్య అర్చకులు లక్ష్మ ణ చారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి స్వామివారి ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని, స్వామివారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరిండెంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ ఉన్నారు.

## థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణను విరమించుకోవాలి

ప్రజాపక్షం/మెట్‌పల్లి : తెలంగాణ పవర్ ప్లాంట్ జేఏసీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.థర్మల్ పవర్ ప్లాంట్ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించి ఉద్యోగ భద్రత కల్పిస్తారనే ఆశలు పెట్టుకున్నామని, అయితే ప్రైవేటీకరణ విధానాలతో విద్యుత్ రంగాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. థర్మల్ పవర్ ప్లాంట్ల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలని, విద్యుత్ రంగాన్ని ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని కోరారు.విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి,ఉద్యోగుల హక్కులను పరిరక్షించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు,తెలంగాణ పవర్ ప్లాంట్ జేఏసీ నాయకులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక చేయూత

ప్రజాపక్షం/ధర్మపురి : రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ సర్జరీ జరిగిన బాధితుడికి అతని మిత్రులు రూ.55 వేలు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన ముడిమడుగు శ్రీనివాస్ ఫోటోగ్రాఫర్ వృత్తిలో కొనసాగుతున్నాడు.దురదృష్టవశాత్తు ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయంకాగా బ్రెయిన్ సర్జరీ చేశారు. డొల్ల మహేందర్, బొర్లకుంట సతీష్, బేతి రాజేందర్, బి.శేఖర్,కె.సుధీర్ రెడ్డి, రాజేష్, లక్ష్మణ్, గంగారాం, మహేష్, తదితర మిత్రులు కార్యక్రమంలో ఉన్నారు.

# సీత్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల

**ప్రజాపక్షం/పెగడపల్లి:** బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సీత్ల పండుగ మహోత్సవం మండలంలోని ఏదుమోటలపల్లె తాండాలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ వేడుకలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తాండాకు చేరుకున్న మాజీ మంత్రికి గిరిజనులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన గిరిజనులతో కలిసి శీతలా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గిరిజనుల ఆచార వ్యవహారాలు,ప్రకృతిని దైవంగా భావించి పూజించే వారి సాంప్రదాయాలు సమాజానికి ఎంతో ఆదర్శవంతమైనవని కొనియాడారు. గ్రామాలు, తాండాలు చల్లగా ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని శీతలా దేవిని వేడుకున్నట్లు తెలిపారు. పశుసంపద ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.మారుతున్న కాలంలోనూ తమ విశిష్టమైన గిరిజన సంస్కృతిని, అస్తిత్వాన్ని కాపాడుకోవడంలో బంజారా సోదరుల పాత్ర ఎంతో అభినందనీయమన్నారు.ఈ మహోత్సవంలో నగావత్ తిరుపతి నాయక్, పార్టీ మాజీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి,సర్పంచులు రాచకొండ ఆనంద్,కాశెట్టి వీరేశం,సీనియర్ నాయకులు గోలి సురేందర్ రెడ్డి,ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,సాయిని రవీందర్, నాగుల రాజశేకర్ గౌడ్, దేవయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా సవరణలో ప్రజలు భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ )కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని బిజెపి జిల్లా ఎస్ ఐ ఆర్ కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్ కోరారు.మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఓటర్ రిజిస్ట్రేషన్ శిబిరంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాను తప్పులు లేని విధంగా రూపొందించేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు .అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అలాగే నకిలీ, డూప్లికేట్,మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన ,ఎక్కువ ప్రాంతాల్లో ఓటు ఉన్న వారు లేదా చొరబాటుదారుల పేర్లను తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన కొత్త మరియు అర్హులైన ఓటర్ల పేర్లను చేర్చుతారు.పారదర్శకమైన ఓటర్ జాబితా కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి అన్నారు.ఈ ప్రక్రియను ఇప్పటివరకు 11 సార్లు నిర్వహించారు. 2002/2005 మధ్య చివరిసారి దేశవ్యాప్తంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్వహించారు . గత ఏడాది కాలంలో ఇది 13 రాష్ట్రాల్లో పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు కట్ట మహేష్,సింహాచలం సత్యనారాయణ,రామ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కట్ట క్రాంతి,పట్టణ అధ్యక్షులు సంగెం కళ్యాణ్, నరసాని అనిల్ రెడ్డి, చేవులమద్ది రాజు, నిశంత్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్ఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్నపల్లిలో సర్పంచ్ జ్యోత్స్న ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం,ముఖ్యంగా మాదిగ ఉపకులాల సాధికారత, ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ చేస్తోన్న పోరాటాలు అభినందనీయమని కొనియాడారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ హక్కుల సాధనలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం, మాజీ ఎంపిటీసీ ఫోరం అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిన్న రాజం, సీనియర్ నాయకులు కాంతయ్య, నాయకులు లచ్చయ్య, రాజయ్య, రాములు, అశోక్, రాజారామ్, నాంపల్లి, రాజు, గోరేమియా పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి సి.హెచ్. గణేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నాణ్యతతో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్, వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల సర్వేను పరిశీలించారు. అలాగే సర్వేకు సంబంధించిన ఫోటో అప్లోడింగ్ నమోదును తనిఖీ చేసి,వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.డి. అర్షద్, ఫీల్డ్ అసిస్టెంట్ వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని గుండంపల్లి గ్రామంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోలార్ ప్లాంట్ కు అధికారులు స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రధాన మంత్రి కుసుం ప్రాజెక్టులు భాగంగా ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించి అనువైనదిగా నిర్ధారించారు.ఈ కార్యక్రమంలో డిసిఒ మనోజ్ కుమార్, ఆర్డిఒ నరసింహారావు,రెడ్కో మేనేజర్ మనోహర్,సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్య,ఏఎంసీ చైర్మన్ పుప్పలత నర్సయ్య,గ్రామస్తులు తదితరులున్నారు.

## సమాన హక్కులు, ఎస్‌సి వర్గీకరణ సాధనే లక్ష్యం

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి,ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఉద్యమ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్, మారంపెల్లి సాయికుమార్, లింగంపల్లి సుభాష్, లింగంపల్లి రాజేష్, లక్ష్మీ నర్సయ్య, ధోనకంటి రాజేందర్, లింగంపల్లి గంగాధర్, అగ్గిమల్ల రాంప్రసాద్, సుంకే గంగరాజం, మారంపెల్లి గంగాధర్, బొమ్మేన ప్రకాష్, కండ్లపెల్లి శేఖర్, నల్ల నరేందర్ తదితరులు పాల్గొని ఎమ్మార్పీఎస్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఉద్యమ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.




## సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**ప్రజాపక్షం/ మానకొండూర్:** సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సంఘం చైర్మన్ గంగుల రాంరెడ్డి అన్నారు.మంగళవారం గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సంఘం ప్రధాన కార్యాలయంలో జరిగింది.చైర్మన్ గంగుల రాం రెడ్డి,సభ్యులుగా బాకారపు సమ్మయ్య,కంకణాల రామ్ మోహన్ రెడ్డి,పాంద్రాల కనక రాజేశం,చిలుముల అంజలి దేవి,కనుకం ఎల్లయ్య,యల్లా సుధాకర్ రెడ్డి,గోస్కుల భూమయ్య,మండ వీరయ్య,పెద్ది శ్రీశైలం,మహ్మద్ రజియా,రెడ్డి రవిలచే జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె వనజారాణి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాంరెడ్డి మాట్లాడుతూ..రైతుల సహకారంతో సకాలంలో విత్తనాలు,ఎరువులు,పంట రుణాలు,పంటల భీమా వంటి సేవలను పారదర్శకంగా అందిస్తానన్నారు.సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,చింతగుట్ట సర్పంచ్ కర్ర చంద్రశేఖర్ రెడ్డి,గట్టుదుద్దెనపల్లి సర్పంచ్ కనకం సుజాతసంపత్,మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,సొసైటీ సిఈఓ మద్ది తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పెంచాల రాజయ్య, భూమయ్య,గంగుల సిద్దు రెడ్డి, కొండ్ర సురేష్,కనకం కుమార్,ఆశిక్ పాషా,మొగిలి కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవంపల్లి సొసైటి నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం:** మండలంలోని దేవంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం మంగళవారం కొలువుతీరింది.సొసైటీ చైర్మన్ రొంటాల లక్ష్మారెడ్డి,డైరెక్టర్లుగా వరాహాల చారి,కొమ్మిడి సత్త రెడ్డి, బాలగోని మల్లయ్య, సోమిడి మల్లయ్య,పిట్టల సంపత్,గోపు స్వప్న,గడిచెర్ల కొమురయ్య, గుండా ప్రశాంత్,రేవెల్లి ఎల్లయ్య, వెల్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి,నల్లెంగి ఐలయ్య,అరెల్లి నర్సమ్మ ల చేత జిల్లా సహకార శాఖ జూనియర్ ఇన్స్పెక్టర్ ఎన్.మనోజ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సమిష్టి కృషితో సంఘం అభివృద్ధి కృషి చేస్తానని, రైతులకు,మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మానకొండూర్ సొసైటీ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తాళ్లపెల్లి సంపత్ గౌడ్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, జీడి శ్యాంసుందర్, తోట శ్రీనివాస్, కొండ్ర సురేష్, తదితరులు ఉన్నారు.

## చెక్ బౌన్స్ కేసులపై నెల 18న ప్రత్యేక లోక్ అదాలత్

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూ ఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా లోని అన్ని కోర్టులలో ఈ నెల 18న శనివారం చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు కరీంనగర్ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి కె.రాణి తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో మేజిస్ట్రేట్ కోర్ట్ లో పెండింగ్ ఉన్న చెక్ బౌన్స్ కేసులతో పాటు జిల్లా కోర్టులలో ఉన్న క్రిమినల్ అప్పీల్ చెక్కు బౌన్స్ కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించబడును. కక్షిదారులు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను ఉపయోగించుకొని కేసుల్ని పరిష్కరించుకోవాలని కోరారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్‌పై అవగాహన



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్–XII కార్యక్రమంలో భాగంగా, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంపత్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ) బృందంతో కలిసి కరీంనగర్ అర్బన్ పరిధిలోని భవన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలు, హోటళ్లు, ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, అక్రమ రవాణాకు గురైన పిల్లలు ఎవరైనా ఉన్నారా అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించామని,తనిఖీల సమయంలో కార్మికులు, హోటల్ యజమానులు సంబంధిత నిర్వాహకులతో మాట్లాడి బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా నివారణపై అవగాహన కల్పించామని తెలిపారు. ఎక్కడైనా తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు లేదా అక్రమ రవాణాకు గురైన పిల్లలు కనిపించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నంబర్‌కు లేదా 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ప్రతి చిన్నారికి రక్షణ కల్పించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ) బృందం మల్లేశం, సురేందర్ పాల్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్నపల్లిలో సర్పంచ్ జ్యోత్స్న ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, ముఖ్యంగా మాదిగ ఉపకులాల సాధికారత, ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ చేస్తోన్న పోరాటాలు అభినందనీయమని కొనియాడారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ హక్కుల సాధనలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం, మాజీ ఎంపిటీసీ ఫోరం అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిన్న రాజం, సీనియర్ నాయకులు కాంతయ్య, నాయకులు లచ్చయ్య, రాజయ్య, రాములు, అశోక్, రాజారామ్, నాంపల్లి, రాజు, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఇదే నెల మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలోని మల్లన్న,ఎల్లమ్మ గుడి లలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలు పడి హుండిలలో డబ్బులు,పుస్తె మట్టెలు అపహరించిన విషయం పాఠకులకు విధితమే.ఈ కేసును ఎల్లారెడ్డిపేట పోలీసులు రాహుల్‌రెడ్డి అధ్వర్యంలో దర్యాప్తు కొనసాగించారు.చోరికి పాల్పడిన వ్యక్తులను సీసీ ఫుటేజీలో వీడియోలు సేకరించారు.ఇద్దరు నిందితులు ఊరిడి కుశుడు, వేములవాడ కు చెందిన మరో మైనర్ వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుచగా జిల్లా మేజిస్ట్రేట్ జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు.

## చెట్టును దెబ్బతీసిన జెసిబి డ్రైవర్‌కు జరిమానా

ప్రజాపక్షం/ హాజీపూర్‌: హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో జెసిబి పనుల సమయంలో చెట్టును దెబ్బతీసిన ఘటనపై చర్యలు తీసుకున్నారు. చెట్టుకు నష్టం కలిగించినందుకు జెసిబి యజమాని, డ్రైవర్‌కు కలిపి రూ.రెండు వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామాల్లోని చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జెసీబీ యజమాని, డ్రైవర్‌ను హెచ్చరించారు.

## పంచాయతీ నూతన సెక్రటరీ అశోక్ సన్మానం

ప్రజాపక్షం/బోథ్‌బోథ్ : గ్రామ పంచాయతీ నూతన సెక్రటరీగా బదిలీపై వచ్చిన అశోక్ కి బోథ్ మండల కన్వీనర్ మేరుగు భోజన్న ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బారే నాగేందర్, 7వ వార్డు సభ్యుడు కట్కూరి సాయి, కోలా శ్రీకాంత్ పాల్గొన్నారు. బోథ్ గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నకిలీ విత్తనయజమాన్యులపై, చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/బైంసా : భైంసా డివిజన్ లోని పరిసర ప్రాంతాల రైతులను నకిలీ విత్తనలను విక్రయించిన నకిలీ విత్తనలయజమానులపై, డీలర్ పై ప్రభుత్వ అధికారులు కటిన చర్యలు తీసుకోవాలని,తెలంగాణ బీసీ ఉద్యమ నాయకులు సుంకెట పోశెట్టి, భైంసా పట్టణంలో నీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భైంసా మార్కెట్ యార్డ్ లోని విత్తనసముదాయంలో పలు రైతులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు న్యాయం జరిగేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని ఎడల రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ప్రజా పక్షం /ఖానాపూర్ : అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు ఖానాపూర్ పట్టణ విశ్రాంతి భవనంలో జరిగిన సమావేశం లో తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన కరపత్రాల విడుదల కార్యక్రమంలో మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలోని హంపోలి కే గ్రామంలో ఈ నెల 12వ తేదీన జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని రైతులందరు వేలాదిగా తరలివచ్చి, ఈ మహాసభను జయప్రదం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎల్ ఆర్ ఉపాలి, కుదుదుల రాజేశ్వర్, మాన్క శ్రీనివాస్, గూట్ల ప్రసాద్, తదితరులున్నారు.

# ఆపద సమయంలో ధైర్యంగా ముందుకు సాగాలి



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ఆపద సమయంలో ధైర్యంగా ముందుకు సాగాలని, ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే సమాచారం ఇవ్వాలని కాగజ్‌నగర్ షీ టీం ఇన్‌చార్జి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సునీత పిలుపునిచ్చారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నితికా పంత్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ రూరల్ మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల వసతిగృహంలో బాలికలు, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, ఆపద సమయంలో ఎలా స్పందించాలనే విషయాలపై వివరించారు. డయల్ 100, 112 వినియోగం, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఎవరైనా సమస్యలకు గురైతే కాగజ్‌నగర్ షీ టీం నంబర్ 8712670565 కు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుజాత, ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు, శ్రీనివాస్, సునీత పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/బోథ్‌బోథ్ : మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడాల స్వామి ,సీనియర్ నాయకులు కారం రవిఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరక ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుడాల స్వామి మాట్లాడుతూ 32 సంవత్సరాల తర్వాత వర్గీకరణ ఫలితాలు ఇప్పుడిప్పుడే మా జాతి బిడ్డలకు అందుతున్నాయి తెలిపారు. మాదిగ యువతి యువకులు మత్తు పదార్థాలకు,గంజాయిలకు,బానిస కాకుండా మంచి చదువుకొని కొలువులు తెచ్చుకోవాలని తెలిపారు. సామాజిక ఉద్యమ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందా కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ అతని ఆశయ సాధన కోసం కృషి చేస్తూనే ఉంటామని తెలిపారు ఆయన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,బిక్కు రమణయ్య, బిక్కు నారాయణ,నల్ల గంగయ్య,అయ్యిడమహేష్ ,మాకునూరి ఆడేల్లు, సతీష్, మహేష్ పారిశుద్ధ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# దిలావార్ పూర్ పాఠశాలలో ఒడిస్సీ నృత్య ప్రదర్శన



ప్రజాపక్షం /దిలావార్‌పూర్ : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున ఒడిస్సీ నృత్య ప్రదర్శన చేశారు. ఢిల్లీ. ఐ.ఐ.టి పూర్వ అచార్యులు పద్మశ్రీ డా. కిరణ్ సేన్ సొసైటి ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండియా క్లాసికల్ మ్యూజిక్ మరియు కల్చర్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి దేశమంతా భారతీయ నృత్యాలను పరిచయం చేయడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ నృత్య ప్రదర్శనలో ప్రముఖ ఒడిస్సీ కళాకారిణి అశాకూమారి తన నృత్య ప్రదర్శనతో అందరిని అలరించారు. తన నృత్యప్రదర్శన తో అలరించడమే కాకుండ దేశం లోని వివిధ సాంప్రదాయ నృత్యములను గూర్చి వివరించారు. భరతనాట్యం,కథకళి,ఒడిసం నృత్యాల లో ఉండే భంగిమల గురించి వివరించారు.ఒడిస్సి నృత్యంలో ఉండే అర్ధ దీర్ఘ చతురస్ర, భంగిమలను గూర్చి,వివిధ ముద్రలను గూర్చి విద్యార్థులకు వివరించారు.ఆసక్తి గల కొంత మంది విద్యార్థులతో ఒడిస్సీ నృత్యాన్ని అభ్యసనం చేయించారు.నృత్యాల ప్రాముఖ్యతలను, వాటి లాభాలను వివరించారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మా పాఠశాల విద్యార్థుల అదృష్టం : వివిధ సాంప్రదాయ నృత్యాలను గూర్చి తెలుసుకోవడం ఒడిస్సీ నృత్యాన్ని ప్రత్యక్షంగా చూడటం, విద్యార్థులు అ నృత్యాన్ని అభ్యసన చేయడం ప్రభుత్వం మా పాఠశాలకు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని దిలావార్ పూర్ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సదానందం అన్నారు. ఈ లాంటి కార్యక్రమాలు తరుచుగా ఏర్పాటు చేస్తూ విద్యార్థులలో భారతీయ నృత్యాల పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండాలి

ప్రజాపక్షం/పెంబి : మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల పాటు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం పెంబి మండలంలో ని ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల, కేజీబీవీ, గ్రామపంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన మందులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంచాలని, రోజువారీ ఓపీ నమోదు, వైద్యులు, సిబ్బంది హాజరు ప్రతి రోజు హాజరు కావాలని అన్నారు, అన్ని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు, పాముకాటు కేసులు పెరిగే అవకాశమున్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగు నీరు, కూర్చునే సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వన మహోత్సవంలో భాగంగా మొక్క నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ చదువులో ప్రతిభ కనబర్చాలని, ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.బడికి రాని విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను సూచించారు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను , ఎన్యుమరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని అన్నారు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను తనిఖీ చేసి విద్యార్థులు,ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ లక్ష్మ ణ్, ఎంఈఓ రామ్‌చందర్, ఎఫ్ఆర్ఓ కల్పనాదేవి, సర్పంచ్ మల్లపల్లి స్వామి, రజిత రాజేందర్,Brs మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గంగారెడ్డి ఎంపీఓ అనిల్, దేవేందర్, గాండ్ల శంకర్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు,నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ & ఓరియంటేషన్ కార్యక్రమం

ప్రజాపక్షం/ బైంసా : భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ & ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని స్వీకరించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ హాజరు శాతాన్ని పెంపొందించుకోవడంతో పాటు ప్రతి పాఠ్యాంశంలో ఎదురయ్యే సందేహాలను అధ్యాపకుల సహాయంతో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.అంతేకాకుండా కళాశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం,గ్రంథాలయం,ఇంగ్లీష్ ల్యాబ్, TSKC వంటి సదుపాయాలను వినియోగించుకొని పోటీ పరీక్షలకు సిద్ధమై తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ రాథోడ్ విజేష్ కుమార్ మాట్లాడుతూ,కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల అంకితభావాన్ని ప్రశంసించారు. ఇటువంటి ఉత్తమ విద్యా వాతావరణంలో చదివే అవకాశం విద్యార్థులకు ఒక అదృష్టమని పేర్కొన్నారు. కళాశాలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల్లో తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## 10వ తేదీన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

ప్రజా పక్షం/బైంసా : భైంసా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వామపక్ష విద్యార్థి సంఘాల (AIPSU SFI PDSU AISF PDSU) ఆధ్వర్యంలో జూలై 10 రాష్ట్రవ్యాప్త బంద్ సన్నాహక సమావేశం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో రోజురోజుకూ పేరుకుపోతున్న ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి మరియు హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవడానికి, విద్యార్థుల హక్కుల సాధన కోసం వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 10వ తేదీన (జూలై 10) రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ బంద్‌కు భైంసా డివిజన్ పరిధిలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి,విద్యాసంస్థలను మూసివేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నాయకులు మరిన్ని విషయాలు ప్రస్తావిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 9000 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేయడం వల్ల లక్షలాది మంది నిరుపేద, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలలో ఫీజుల దోపిడీ అడ్డు అదుపు లేకుండా సాగుతోందని, ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జూలై 10 బంద్ అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రధాన డిమాండ్లు: బకాయిల విడుదల: ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ. 9,000 కోట్ల స్కాలర్‌షిప్స్,ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను విద్యార్థుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలి.ఖాళీల భర్తీప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ, అధ్యాపక (లెక్చరర్) మరియు నాన్‌టీచింగ్ పోస్టులను వెంటనే రెగ్యులర్ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలి.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజా పక్షం /ఖానాపూర్ : ప్రముఖ దినపత్రిక సీనియర్ పాత్రికేయులు షేక్ తన్వీర్ సోదరుడు,ప్రముఖ టీవీ ఛానెల్ రిపోర్టర్ షేక్ పర్వేజ్ కుమారుడు ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారి నివాసానికి వెళ్లి షేక్ తన్వీర్,షేక్ పర్వేజ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా పర్వేజ్ కుమారుడి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఉండాలని వారికి సూచించారు.వారి వెంట ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆర్టీసి కార్గో లో పాత వస్తువుల వేలం



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల ఆర్టీసి డిపో పరిధిలోని కార్గో కౌంటర్‌లో వినియోగదారులు తీసుకుపోని పాత వస్తువులను ఈ నెల 9,10,13 తేదీలలో వేలం వేస్తున్నట్లు ఆర్టీసి డిపో మేనేజర్ కె.నరేష్ కుమార్ తెలిపారు. సినిమా పోస్టర్లు, పుస్తకాలు, స్టేషనరీ స్పేర్ పార్ట్స్ ఇతర వస్తువులను వినియోగదారులు తీసుకుపోని పార్సల్స్‌ను వేలం వేస్తున్నామని అవసరమున్న వినియోగాదరులు కార్గో కౌంటర్‌లో వేలం వేసే రోజు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని డిఎం కోరారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సత్కారం



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీష్‌బాబును మంగళవారం మంచిర్యాలలో న్యాయవాదులు, బిజెపి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కర్రె లచ్చన్న, బిజెపి సీనియర్ నాయకుడు తుల మధుసూధన్‌రావు, మున్నారాజా సిసోసిడియా, బొలిశెట్టి తిరుపతి, మేడిపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.


## ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ



ప్రజాపక్షం/జన్నారం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జన్నారం మండలంలోని పోనకల్ రైతు వేదికలో రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ రైతులకు విత్తనాల ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు కూరగాయల సాగుపై ఆసక్తి చూపి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారి సహజ, వ్యవసాయ విస్తరణ అధికారులు సయ్యద్ అక్రముల్ల, కోడిమ్యాల దివ్య, అఖిల్ నాయక్, హెచ్ఇఓ రాణి, కృషి సఖిలు రజిత, అంజలి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్



ప్రజాపక్షం/లక్సెట్టిపేట : జిల్లాలో వర్షాలు పడుతున్నందున వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, వైద్యులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సన్నద్ధం చేశారు. లక్సెట్టిపేట రైతు వేదికలో జన్నారం, దండపల్లి, తాళ్లపేట, వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సిబ్బందితో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త వద్ద మందులు అందుబాటులో ఉండాలని, దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియాతో పాటు నీటి ద్వారా వచ్చే టైఫాయిడ్, అతిసారం లాంటి వ్యాధులు రాకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారుల సహకారంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలకు అన్ని సౌకర్యాలు ఉన్నందున గర్భవతులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించాలని ఆదేశించారు. గర్భవతులను ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకువెళితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున హాస్టళ్లు, ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పోర్టబుల్ ఎక్స్‌రే మిషన్ల ద్వారా గ్రామాల్లో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి కిట్లను అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అరుణ శ్రీ, డాక్టర్ సమత, లక్సెట్టిపేట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధుల నివారణ

### హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్



ప్రజాపక్షం/జన్నారం: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు పాటించాలని, దోమల కాటుకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ సూచించారు. కాచి చల్లార్చిన శుద్ధమైన తాగునీటినే వినియోగించాలని గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్, డయేరియా, హెపటైటిస్ వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ మార్గాలు, ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, ఆశా కార్యకర్త రజిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

### సర్పంచ్ బెండారే కృష్ణాజీ



ప్రజాపక్షం/వాంకిడి : వాంకిడి మండలంలోని బంబార గ్రామపంచాయతీ రాజీవ్ నగర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సర్పంచ్ బెండారే కృష్ణాజీ పరిశీలించారు. లబ్ధిదారురాలు కమ్మరి లక్ష్మి ఇంటి నిర్మాణ పనులను ఆయన చూసి నాణ్యతతో పాటు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం త్వరలో బిల్లులు విడుదల చేయనున్నందున పనులను మధ్యలో నిలిపివేయకుండా వేగవంతం చేయాలని లబ్ధిదారులకు చెప్పారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నిర్మాణంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గం ధర్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ చారి, కర్పెత రాంచందర్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఏసిడిపిఓ సూపర్వైజర్

ప్రజాపక్షం/వాంకిడి: వాంకిడి మండలంలోని చిన్న వాంకిడి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల ఏసిడిపిఓ సూపర్వైజర్ సందర్శించి కేంద్రంలో అందుతున్న సేవలు, మౌలిక వసతులు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, విద్యా కార్యకలాపాలను పరిశీలించారు. కేంద్రం పరిశుభ్రత, హాజరు నమోదు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలపై అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు పసిపిల్లల పోషణ, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణతో పాటు గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వ సంక్షేమ సేవలను చేరవేసే కీలక వేదికలని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి కుటుంబం తమ పిల్లలను క్రమం తప్పకుండా కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

ప్రజాపక్షం/మంచిర్యాల: ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య అన్నారు. మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల, వంటగది పనులను మండల విద్యాధికారి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పారిశుధ్య సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. పాఠశాల ఉన్న డ్రైనేజీ సమస్యపై అధికారులతో మాట్లాడి వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని, విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన ఎంపిఓ

ప్రజాపక్షం/హాజీపూర్ : హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామ పంచాయతీని మంగళవారం ఎంపీవో సుమన్ సందర్శించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న సర్వేను, బిఎల్ఓలు సేకరిస్తున్న దరఖాస్తులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సదయ్య, బీఎల్ఓ పద్మ, రాకేష్ పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/జన్నారం : భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జన్నారం సబ్ ఇనస్పెక్టర్ జి. ఉదయ్ కిరణ్ విజ్ఞప్తి చేశారు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగిపొర్లుతున్న సమయంలో వాటిని దాటేందుకు ప్రయత్నించవద్దని, వరద నీటిలో సెల్ఫీలు, వీడియోలు తీయడం, ఈత కొట్టడం, చేపల వేటకు వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లలను నీటి వనరుల వద్ద ఒంటరిగా వదిలివేయవద్దని, రహదారులపై నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల సమయంలో అధిక వేగం, ప్రమాదకర ఓవర్‌టేకింగ్ చేయవద్దని తెలిపారు. తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, తప్పుడు ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని సూచించారు. వరదల్లో చిక్కుకున్నా లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని సబ్ ఇనస్పెక్టర్ ఉదయ్ కిరణ్ కోరారు.

## ఓటరు జాబితా సవరణ సర్వేకు గ్రామస్తులు సహకరించాలి

ప్రజాపక్షం/జైనూర్ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులందరూ సహకారం అందించాలని పవర్‌గూడా గ్రామ సర్పంచ్ తొడసం రాజేందర్ కోరారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఓటరు వివరాలను ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల్లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎవరూ మినహాయింపుకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఈ సర్వే ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామస్తులు అవసరమైన ధ్రువపత్రాలు సిద్ధంగా ఉంచి సర్వేకు వస్తున్న సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ప్రజాపక్షం/నస్పూర్ : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, సకల సదుపాయాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, భోజనశాల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని చెప్పారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని గొలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ నెల 24వ తేదీ వరకు గడువు ఉన్నందున వివరాలు నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను అందించని పక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉందని, ఫారాల పూరింపులో బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు ప్రజలకు సహకరించాలని కోరారు. డబుల్, షిఫ్టెడ్, మరణించిన ఓటర్ల తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పెండెన్సీని పరిశీలించారు. భూభారతి దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన చేసి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. తదనంతరం చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయికృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాపక్షం/బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలోని లయన్స్ భవనంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ పుణ్యారాజు 25 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో మోతిబిందు ఉన్న వారిని గుర్తించి శస్త్రచికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రికి తరలించామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, జోనల్ చైర్మన్ జ్ఞానసాగర్‌రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా వనమహోత్సవం

ప్రజాపక్షం/భీమ్‌గల్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ గజానంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చైర్‌పర్సన్ బోదిరే నాగమణి స్వామి హాజరై కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. పట్టణ ప్రజలు మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతిఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు వృక్షాలు ఎంతో అవసరమని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ చంటి లత నర్సయ్య, కౌన్సిలర్లు ఆరేపల్లి శ్రీజ నాగేంద్రబాబు, పర్స కుశ లత, అనంతరావు, తోట సతీష్, గున్నాల బాలలక్ష్మీ, బోదిరే లావణ్య నర్సయ్య, అంజుమ్ అలీ, సందీప్, రవి, సంగ్యానాయక్, అనుపమ, ప్రసాద్, నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం/బాల్కొండ : సమాజంల మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై, సంఘటనపై సూచించినట్లు నిర్భయంగా చెప్పాలని ఆర్మూర్ సబ్‌డివిజన్ షీ టీం కానిస్టేబుల్ విఘ్నేష్ సూచించారు. మంగళవారం బాల్కొండ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్ పై వెల్లడించి మాట్లాడారు. ఈవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారమివ్వాలని ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారమివ్వాలన్నారు. సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారమిస్తే రక్షణ కల్పిస్తామన్నారు. 8712659795 కు డయల్ 100 కు సమాచారమివ్వాలని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా షీ టీం వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు విఘ్నేష్, లక్ష్మన్, ప్రిన్సిపాల్ విజయ కర్ణన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విద్యాసంస్థల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్: వసతిగృహాలు, పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూళ్లు, కళాశాలల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. జక్రాన్‌పల్లి మండలం డిగ్రీ కళాశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, తరగతి గదులు తదితర వాటిని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనమందిస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. అందుబాటులోని మౌలిక వసతులు, సదుపాయాలపై ఆరా తీశారు. వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ అపరిశుభ్రంగా ఉంది. ఈగలతో నిండి ఉండటాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రతపై పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నందున, ఏజెన్సీని మార్చాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ముప్పిరిగొనే ప్రమాదమున్నందున పరిశుభ్రత విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో రాజీ పడవద్దని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపిస్తూ, శుచి శుభ్రతతో కూడిన పౌష్టికాహారమందించాలని ఆదేశించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ తరగతి గదిని సందర్శించి విద్యార్థినులతో భేటీ అయ్యారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ తదితర సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి విద్యార్థినుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతిభ చూపిన బాలికలకు బహుమతులు అందించి ప్రోత్సహించారు.

## ఆగిపోయిన పోస్టాఫీస్ నిర్మాణం

ప్రజాపక్షం/భీమ్‌గల్ : భీమ్‌గల్ ప్రజల చిరకాల స్వప్నం, పోస్టాఫీస్ నిర్మాణం అధికారుల నిర్లక్ష్యం కారణంగా అటకెక్కింది. పోస్టాఫీజు మంజూరై యేడాది దాటినా, స్థలం కేటాయింపులో చోటు చేసుకుంటున్న జాప్యంతో నిర్మాణం అడుగు ముందుకు పడటం లేదు. ఫలితంగా ప్రభుత్వ నిధులు వృధాగా పడి ఉండంతో పాటు ప్రజలకు అందాల్సిన సేవలు అందని ద్రాక్షలా మారాయి.

**అధికారుల మధ్య సమన్వయ లోపం**

పోస్టాఫీస్ నిర్మాణానికి అవసరమైన 0.02 1/4 గుంటల స్థలం విషయంలో మున్సిపల్ అధికారులు తహసీల్దార్ కార్యాలయాల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. స్థలం కేటాయింపుపై అడిగితే తమకు సంబంధం లేదని మున్సిపల్ అధికారులు అది తమ పరిధిలోకి రాదని రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు నెట్టేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ కౌన్సిల్ సైతం ఈ విషయాన్ని ఆమోదించి (సిఆర్ నెం. 65/2025) తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేయాలని కోరినా ఫలితం లేకుండా పోయింది.

**నిష్ప్రయోజనమైన ఫిర్యాదులు**

గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోవటం, బాధ్యత గల అధికారుల నిర్లక్ష్యంతో పోస్టాఫీస్ భవన నిర్మాణం నిలిచిపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వృధాగా నిధులు.. ఇబ్బందుల్లో ప్రజలు**

పోస్టాఫీస్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ స్థలం చూపించకపోవటంతో ఆ నిధులు వినియోగం కాకుండా వృధాగా పడి ఉన్నాయి. ఈ భవనం పూర్తయితే భీమ్‌గల్ ప్రజలకు విస్తృతమైన పోస్టల్ సేవలు అందుబాటులోకి వచ్చేవి. అయితే అధికారుల అలసత్వంతో ప్రజలకు అందాల్సిన ఈ సౌకర్యం గగనంగా మారింది. సంబంధిత ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే స్థలాన్ని పోస్టల్ శాఖకు అప్పగించేలా ఆదేశాలు జారీ చేయాలని, నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని కౌన్సిలర్ నీలం రవి ప్రజలు కోరుతున్నారు.

# మహిళలు కుట్టుపని ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా స్థిరపడాలి

లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఉచిత కుట్టు-మిషన్ల పంపిణీ : బొబ్బిలి రామకృష్ణ



ప్రజాపక్షం/నిజామాబాద్ : మహిళలు కుట్టుపని ద్వారా స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా స్థిరపడాలని లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఉచిత కుట్టు మిషన్ల పంపిణీని చేపట్టిందని నగర మేయర్ ఉమారాణి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. మంగళవారం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద జిల్లాలో అర్హులైన మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీలో నగర డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మొత్తం రూ.1.02 కోట్లతో 1700 కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుండగా అందులో కేవలం అర్బన్ నియోజకవర్గానికి 500 కుట్టు మిషన్లను కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు అందించారన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మైనార్టీ నిరుపేద మహిళలు కుట్టు పని ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఉచిత కుట్టు మిషన్ల పంపిణీని చేపట్టిందని తెలిపారు. దీని నిర్వహణను నిజామాబాద్‌లోని ఎన్ఏసీ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ పథకం కింద ఉచిత కుట్టుమిషన్ పొందాలనుకునే మహిళలు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుందని, దరఖాస్తుదారులు 1855 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. కుట్టుపనిలో శిక్షణ పొందిన సర్టిఫికేట్ తప్పనిసరి వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల కంటే తక్కువ ఉన్న వారే అర్హులన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు భోజన్న, కరీం, కోఆప్షన్ సభ్యులు నరేందర్‌సింగ్, ఖైసర్, అంతరెడ్డి విజయపాల్ పాల్గొన్నారు.

# స్టీల్ బ్యాంకు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నాగమణి స్వామి

ప్రజాపక్షం/భీమ్‌గల్ :మండల కేంద్రంలోని 9వ వార్డులో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు ఇందిరా మహిళ శక్తిలో భాగంగా శ్రీ వైష్ణవి మహిళ సంఘం ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంకును మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరే నాగమణి ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించటం, ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ పాత్రలు, ఇతర పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించటంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారమందించాలని పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకుని పట్టణ ప్రజలందరూ తమ ఇంట్లో జరిగే కార్యక్రమాలలో వినియోగించుకుని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణాన్ని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ సంటి లత నరసయ్య, మునిసిపల్ కమీషనర్ గజానంద్, కౌన్సిలర్లు ఆరేపల్లి శ్రీజ నాగేంద్రబాబు, పర్స కుశలత అనంతరావు, తోట సతీష్, గున్నాల బాలలక్ష్మీ భగత్, బోదిరే లావణ్య నర్సయ్య, అంజుమ్‌అలీ, సందీప్, నీలం రవి, సంగ్యానాయక్, మల్లెల అనుపమ ప్రసాద్, మేనేజర్ నరేందర్, ఎడీఎంసీ నందన్‌రెడ్డి, మెప్మా సిబ్బంది మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిలా శక్తి సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/మాక్లూర్: మండల కేంద్రంలోని వివిధ గ్రామాల మాదిగ సోదరులతో మందకృష్ణ 62వ జన్మదిన వేడుకలను జిల్లా అధ్యక్షులు, ఎంఎస్‌పి సరికెల పోశెట్టి మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు గుంటు పద్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ కోసం పోరాడిన వ్యక్తి పద్మశ్రీ అవార్డు గ్రహీత అని వారన్నారు. దేశంలో వెనుకబడిన కులాల కోసం బడుగు, బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలోని హక్కుల కోసం రాజ్యాంగానికి లోబడి తన మాటతో ప్రజలను చైతన్యపర్చారన్నారు. దేశంలో ఏ నాయకుడైనా లక్షలు వెచ్చించి వేళల్లో మీటింగ్‌లు పెడితే ఒక్క మాటతో లక్షలాది మందిని ప్రభావితం చేసి రూపాయి ఖర్చు లేకుండా లక్షలాది మందితో సభలు నడిపిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగనే అన్నారు. మందకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుంటు పద్మ, రమేష్, దర్గలా సాయిలు, తోట గంగారాం, ఎల్లయ్య, పాల్గొన్నారు.

## కాపర్ కాయిల్స్ దొంగల పట్టివేత

ఏడుగురి అరెస్ట్

74 కిలోల కాపర్ కాయిల్స్

ప్రజాపక్షం/నిజామాబాద్ : ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలో పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి రాగి కాయిల్స్‌ను దొంగతనం చేస్తున్న ఆరుగురిని, దొంగలించిన రాగి కాయిల్స్‌ను కొనుగోలు చేసిన ఒకరిని అరెస్ట్ చేసినట్లు సీపీ సాయిచైతన్య తెలిపారు. మంగళవారం వేల్పూర్ పిఎస్‌లో సీపీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్మూర్ పట్టణంలో పోచమ్మగల్లీకి చెందిన కర్రె వినోద్‌కుమార్, అంద్రాసి నవీన్, గుంజల్ల ఈశ్వర్, బాజా హరిప్రసాద్, కర్రె విజయకుమార్, మూల దుర్గప్రసాద్‌రెడ్డిలు జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్నారన్నారు. వినోద్, విజయ్ ఇద్దరు అన్నదమ్ములు కలిసి పాత ఇనుప సామాను పేరుతో ఆర్మూర్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల్లో పట్ట పగలు తిరుగుతూ రాత్రి వేళ ఆరుగురితో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ లోపల గల గోటిరాగి తీగలు దొంగతనాలు చేస్తూ అబ్దుల్ వసీం విక్రయించే వారని తెలిపారు. పాత నేరస్తుడు అయిన స్క్రాప్ వ్యాపారి అబ్దుల్ వసీం అహమ్మద్ అలియాస్ తిల్లిబాబా సలహా మేరకు ఆరుగురు ముఠాగా ఏర్పడి ఆర్మూర్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లోని చుట్టుపక్కల వ్యవసాయ ప్రాంతాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేయటం రాగి తీగలు దొంగతనం, వీరిపై పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు సైతం నమోదైనట్లు తెలిపారు. మంగళవారం క పడిగెల గ్రామ శివా రులోని రైల్వే బ్రిడ్జి వద్ద పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారని దొంగతనం చేసిన సొత్తును సైతం అబ్దుల్ వసీం అలియాస్ తిల్లి బాబాపై గతంలో ఆర్మూర్, మెండోరా, నిజామాబాద్ నాల్గవ టౌన్‌లో చోరీ సొత్తు కొన్న కేసులు కలవు. నిందితులు వేల్పూర్ పిఎస్‌లో నాలుగు కేసులు, బాల్కొండలో ఐదు కేసులు, మెండోరాలో మూడు కేసులు, భీమ్‌గల్‌లో ఒక కేసు, ఆర్మూర్‌లో ఉన్నారన్నారు. ఈ కేసు చేధించిన ముఖ్యపాత్ర పోషించిన ఆర్మూర్ రూరల్ సిఐ జాన్‌రెడ్డి, ఎస్సైలు సంజీవ్, శైలేందర్, కానిస్టేబుల్ భరత్‌గౌడ్, నరేందర్, హరీ ష్, సాయికిరణ్, శ్రావణ్, సుదర్శన్‌లను కమీషనర్ అభినందించారు.

# ఎడపల్లి మండలంలో పీఆర్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం



ప్రజాపక్షం/ఎడపలి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పీఆర్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జడ్పీ హెచ్ఎస్ ఠాణాకలాన్, జడ్పీహెచ్ఎస్ మంగల్‌పహాడ్, జడ్పీహెచ్ఎస్ ఎడపల్లి, జీహెచ్ఎస్ ఏఆర్‌పి క్యాంప్ తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలుసుకొని సభ్యత్వాలను నమోదు చేశారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయు నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పీఆర్టీయు సంఘం ప్రతినిధులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో సంఘం ప్రతినిధులు, పిఆర్టియు మండల అధ్యక్షులు సిహెచ్ సాయిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తూఫాన్ గోవర్ధన్, మండల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస రావు, కార్యదర్శి లింగ బాలేష్, జిల్లా ఉపాధ్యాయ సంఘ అంబటి లక్ష్మీ నారాయణ, ప్రధానోపాధ్యాయులు జడ్పీహెచ్ఎస్ ఠాణాకలాన్ హెచ్ఎం పరమేశ్వర్, జడ్పీహెచ్ఎస్ మంగల్‌పహాడ్ హెచ్ఎం వినోద్, జడ్పీహెచ్ఎస్ ఎడపల్లి హెచ్ఎం రవి కుమార్, జీహెచ్ఎస్ ఏఆర్‌పి క్యాంప్ హెచ్ఎం రజిని, ఉపాధ్యాయులు విజయేందర్, శ్రీనివాస్ రెడ్డితో పాటు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తో పాటు గ్రామల లో ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం తో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.గొల్లపల్లి మండల కేంద్రం లో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెవులమాద్ది రమేష్ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ కులాల్లోని పదిహేను శాతం రిజర్వేషన్లు ఎవరి జనాభా ఎంతో వారివాటా అంతా అని జనాభా నిష్పత్తి రిజర్వేషన్లను వర్గీకరించాలని 1994లో జులై 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి ఎస్సీల వర్గీకరణ సాధనకై 30 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాటం చేసి వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఈ విషయంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని కొంతమంది ప్రాణ త్యాగాలు కూడా చేశారు.జాతి ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈ సందర్భంగా వారికి జోహార్లు కూడా తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఎస్సీలు వర్గీకరణ సాధించుకున్న ఫలాలు మా జాతి బిడ్డలు అన్ని రంగాల్లో అందిపుచ్చుకొని విజయ పదంలో అభివృద్ధి నడుమ ప్రయాణించాలని మందకృష్ణ మాదిగ కలలు కన్నటువంటి జాతి అభివృద్ధి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో మన జాతి అగ్రస్థానంలో నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారని తెలిపారు .ఆ దిశగా మనమందరం కూడా మన పిల్లలు ఉన్నత విద్య చదివించి మనం సాధించిన హక్కులను పొందాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రేగుంట బాపయ్య, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గంగాధర మధుసూదన్,గ్రామ శాఖ అధ్యక్షులు మనలా ప్రభు, ఉపాధ్యక్షులు మనలా సంజీవ్,చెవులమద్ది శేఖర్, వేల్పుల రాజేష్ శాతల్ల లక్ష్మ ణ్, జేరిపోతుల అమోస్, ఎనగందుల రమేష్, నక్క అశోక్, గొల్లపల్లి వెంకటేష్, చెవులమద్ది నర్సయ్య, దాసారపు సదానందం, మద్దూరి అశోక్, రాజలింగు, కొత్తూరి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/దిలావర్ పూర్ : మండల ప్రత్యేక అధికారి రాథోడ్ రమేష్ ఆకస్మికంగా మండలంలోని కేజీబీవీ (KGBV) హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలోని సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినులు, సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో సమావేశమై సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలపై అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. అనంతరం కేజీబీవీ హాస్టల్‌లో విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యత, పరిశుభ్రత, హాస్టల్ సౌకర్యాల గురించి వారితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, ఆరోగ్య అవగాహన మరియు సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అజీజ్ అమ్మద్ ఖాన్, ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీఓ గోవర్ధన్, ఎస్ ఓ అపర్ణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాల ను సందర్శించిన ఎమ్మార్వో ఎంపీడీవో

ప్రజాపక్షం/లోకేశ్వరం : వేదం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మండల కేంద్రములోని ఎమ్మార్వో సూర్యారావు ఎంపీడీవో రామకృష్ణ ఏఈఓ మండల అధికారులు కార్యదర్శి మరియు సిబ్బంది వేదం పాఠశాలను పరిశీలించారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామ పరిపాలన, ప్రజలకు అందించే సేవలు,ప్రభుత్వ పథకాల అమలు, జనన–మరణ నమోదు, పన్నుల వసూలు,పరిశుభ్రత కార్యక్రమాలు,తాగునీటి నిర్వహణ వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి,కంప్యూటర్ ద్వారా అందించే డిజిటల్ సేవలు మరియు అధికారుల పనితీరును ప్రత్యక్షంగా గమనించారు.అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య చర్యలు,నీటి వనరులు మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పర్యటన ద్వారా విద్యార్థులు స్థానిక స్వపరిపాలన వ్యవస్థ గురించి విలువైన సమాచారాన్ని తెలుసుకొని, పౌరులుగా తమ బాధ్యతలను అర్థం చేసుకున్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు ప్రజాసేవల పట్ల అవగాహనను పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడింది.

# పంట పొలాల్లో అరుదైన శ్వేత నాగు



ప్రజా పక్షం /ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ గోదావరి తీరాన గల పంట పొలాల్లో మంగళవారం అరుదైన శ్వేత నాగుపాము కనిపించింది.ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన ఆసూరి సంతోష్,రవి అనే యువకులు పంట పొలాలను దుక్కి దున్నించడానికి వెళ్లి పరిశీలించి తిరిగి వస్తుండగా గోదావరికి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న పొలంలో సుమారు 9 అడుగుల పొడవు ఉండి పూర్తిగా తెల్లన్ని రంగులో ఉన్న నాగుపాము వారికి దగ్గర కనిపించిందని,వారు తెల్లని పాము కనిపించిందని ఫోన్ ద్వారా తెలిసిన వారికి తెలుపడంతో అక్కడికి చేరుకుని తెల్ల నాగుపామును చూసి ఆశ్చర్యపోయారు.కొద్దిసేపట్లోనే ఈ విషయం పట్టణంలో అందరికి తెలియడంతో పలువురు పామును చూసేందుకు ఆసక్తి చూపారు.అడవి ప్రాంతాల్లో సాధారణంగా పాములు కనిపించినా,పూర్తిగా తెల్లటి వర్ణంలో ఉండే నాగుపామును చూడటం చాలా అరుదని స్థానికులు తెలిపారు. ఇలాంటి పాములను ఇప్పటివరకు సినిమాలు,సోషల్ మీడియాలో మాత్రమే చూశామని, ప్రత్యక్షంగా చూడటం తమకు ఇదే మొదటిసారని పలువురు అన్నారు. ఈ విషయం అటవీ అధికారులకు తెలుపగా వారు జన్యుపరమైన మార్పులైన ల్యూసిజం లేదా అల్బినిజం కారణంగా పాములు తెల్లగా కనిపిస్తాయి. ఇలాంటి తెల్ల పాములు అరుదుగా కనిపిస్తాయని నిపుణులు అంటున్నారు.

# శివనగర్ ప్రాంతాన్ని ముంపు నుండి కాపాడుతాం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ నగరంలోని శివనగర్ ప్రాంతాన్ని ముంపు నుండి కాపాడేందుకు మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని మాజీ ఎంఎల్సీ కొండా మురళీధర్ రావు తెలిఆపరు. మంగళవారం ముంపుకు గురయ్యే ప్రాంతంలో మాజీ ఎంఎల్సీ కొండా మురళీధర్‌రావు పర్యటించారు. ముఖ్యంగా 35వ డివిజన్ మైసయ్యనగర్, ఏసి రెడ్డి నగర్ ప్రాంతాల్లో పర్యటించి స్లమ్ వాటర్ డ్రైయినేజ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సి కొండా మురళి మాట్లాడుతూ స్థానికంగా అండర్ డ్రైయినేజీ నిర్మాణంతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి త్వరలోనే రోడ్డు నిర్మాణం పనులను చేపడతామన్నారు. ఖిలా వరంగల్ అగర్తల చెరువు నుండి వచ్చే వర్షపు నీరు, చింతల నుండి వచ్చే వర్షపు నీరు శివనగర్ స్మశాన వాటిక దగ్గర ఉన్న జంక్షన్‌లో కలిసేలా స్లమ్ వాటర్ డ్రైయినేజ్ పని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. ముంపు ప్రాంతాలపై మంత్రి కొండా సురేఖ ప్రత్యేక కార్యాచరణను అమలు చేసేందుకు అధికారులను సమాయత్తం చేస్తున్నారని కొండా మురళి తెలిపారు. శివనగర్ వాటర్ ట్యాంక్ నుండి అంబేద్కర్ భవన్ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అధికారులకు మాజీ ఎంఎల్సి కొండా మురళి ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, భోగి సువర్ణ సురేష్, బైరబోయిన దామోదర్, యెలుగం లీలావతి సత్యనారాయణ, టిపిసిసి కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడం శివకృష్ణ, శ్రీరామ్ రాజేష్, పగడాల సతీష్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ప్రజాపక్షం / దుగ్గొండి : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మంగళవారం దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం, దుగ్గొండి, గోపాలపురం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటరు వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి, బీఎల్‌వోలు నిర్వహిస్తున్న పనితీరుపై ఆరా తీశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, ఇంటింటి సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ఎస్ఐఆర్ పరిశీలనలో వచ్చిన రైతులతో గ్రామ పరిస్థితి, పంటల విస్తీర్ణం, ఏఏ పంటలు వేస్తున్నారు, జిల్లా కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, దుగ్గొండి తాసిల్దార్ సమ్మక్క , నర్సంపేట తహసిల్దార్ రవి చంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీడీ స్కాలర్షిప్లకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రజా పక్షం /ఖానాపూర్ : బీడీ కార్మికుల పిల్లల స్కాలర్షిప్ కోసం ఆన్లైన్లో దరఖాస్తులు ప్రారంభమయ్యాయని, బీడీ కార్మికుల పిల్లలు ఎవరైనా చదువుకుంటూ ఉంటే ఈ విద్యా సంవత్సర స్కాలర్షిప్ల కోసం ఆగస్టు 31వ తేదీలోగా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాజన్న తెలిపారు. ఈ బీడీ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ తల్లిదండ్రుల రాబడి ధృవీకరణ పత్రంతో పాటు,బీడీ కార్మికురాలైనట్లు తెలిపే బీడీపీఎఫ్ గుర్తింపు కార్డును జత చేయాలని, బీడీ కార్మికులకు ఈ స్కాలర్షిప్ ఎంతగానో ఉపయోగపడుతుందని,బి డి వర్కర్ల పని చేసే ప్రతి తల్లిదండ్రులు చదువుకునే తమ పిల్లలకు ఈ స్కాలర్షిప్ అప్లై చేయాలని రాజన్న సూచించారు.

## ఇందిరమ్మ లబ్దిదారులకు గోడగడియారాల పంపిణీ



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలకేంద్రం బంజపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ పథకం లబ్దిదారులకు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ మంగళవారం గోడ గడియారాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ఓటర్లను కలిసి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ప్రతీ అర్హులైన ఓటర్ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించడమే కాకుండా సర్ ఎన్యుమరేషన్ ఫారాలను స్వయంగా అందజేసి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్దిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాను ప్రారంభించిన డీసీసీ చైర్మన్



ప్రజాపక్షం/నిజాంసాగర్ : నిజాంసాగర్ మండల కేంద్రానికి చెందిన సుల్తాన్‌నగర్ గ్రామ ప్రజల కోరిక 24 గం.ల విద్యుత్తు సరఫరా కల సాకారమైంది. గ్రామానికి టౌన్ విద్యుత్తు లైన్ ఏర్పాటు పనులు పూర్తి కావడంతో మంగళవారం డీసీసీ చైర్మెన్ ఏలే మల్లిఖార్జున్ కొబ్బరికాయకొట్టి విద్యుత్తు సరఫరాను ప్రారంభించారు. ఇటీవల గ్రామ సర్పంచు వడ్ల బ్రహ్మం గ్రామంలో మిక్స్‌డ్ ఫీడర్ కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీసీసీ చైర్మెన్ దృష్టికి సమస్యను తీసుకెళ్ళగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్తుశాఖ అధికారులతో మాట్లాడి గ్రామానికి 24 గం.ల టౌన్ విద్యుత్తు సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో గ్రామస్థులు, పంచాయతీ పాలకవర్గం డీసీసీ చైర్మెన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.